శనివారం, తెలంగాణ
15 నవంబర్ 2025

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయంపై ఘనంగా సంబరాలు



**చింతపల్లి, నవంబర్ 14( నినాదం):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎక్స్ రోడ్ వద్ద విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేసి , బాలసంచా కాల్చారు. అనంతరం కార్యకర్తలు ఉత్సాహంగా డాన్సులు వేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి .ముషావర్ , హనుమా నాయక్ , మాజీ ఎంపిటిసి నల్లవెల్లి సదానందం, ఎలిమినేటి నరసింహ, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి. జహంగీర్ , ఎండి. రియాజ్ పాషా, పల్లా వెంకటయ్య, కాసారపు శ్రీనివాస్ , గోవింద్ రవి , ఎల్లంకి రాధా కిషన్, కొప్పుల శ్రీనివాస్ గౌడ్, బగ్గు నాయక్, గూడెల్లి కోటేష్, గజ్జల మల్లారెడ్డి, ఎర్ర కిరణ్ , సైదులు, డీలర్ వెంకటయ్య, కడారి శీను,
తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఖమ్మం బహిరంగసభను విజయవంతం చేయాలి



**చింతపల్లి, నవంబర్ 14 (నినాదం) :** ఈనెల 26వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఐ భవన్‌లో శుక్రవారం జరిగిన మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు.భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఛలో ఖమ్మం,బహిరంగసభ ప్రచార జాతలో భాగంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బాలనర్సింహ్మా, ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి సత్యం నాయకత్వాన నేటి నుంచి ఈ నెల 21 వరకు గద్వాల నుంచి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే ప్రచార జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చేపూరి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, కార్యవర్గ సభ్యులు మల్లోజు శేఖరాచారి, వేముల బుచ్చయ్య, పల్లపు లక్ష్మయ్య, షేక్ శంశోద్దీన్, మండల కౌన్సిల్ సభ్యులు ఇద్ది రాములు, వింజమూరి నర్సింహ్మా, బచ్చనమోని వెంకటయ్య, కానూరి వీరయ్య, సత్తయ్య, , నల్లగాసు బాబు, గుణమోని రాములు, కుర్మేటి రాములు, కుర్మేటి కృష్ణయ్య , రామాచారి, జక్కుల మల్లేశ్, యాచారం శ్రీశైలం, నేతాళ్ళ సైదులు, కంబాలపల్లి లక్ష్మయ్య, రాఘవేంద్ర, వెంకటయ్య, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి చేప పిల్లలు వదిలే కార్యక్రమం

**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 14 (నినాదం) :** నాగార్జునసాగర్ రిజర్వాయర్లో 2025- 26 సంవత్సరానికి సంబంధించి చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని ఈ నెల 15, 16, 17, తేదీలలో నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. రాజారాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 న ఉదయం 11 గంటలకు స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## విద్యార్థులు ప్రణాళికా ప్రకారం ముందుకు వెళితే లక్ష్యం సాధించవచ్చు

కలెక్టర్ ఆదర్శ్ సురభి






**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం):** విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభిప్రాయపడ్డారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా కొత్తకోట మండల కేంద్రంలోని కొత్తకోట ప్యూపిల్స్ పాఠశాలలో కిడ్స్ ఉత్సవ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గతంలో ఆ పాఠశాలలో చదివి మెడికల్ సీట్లు సాధించిన పలువురు విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా తమ ఆహ్వానం మేరకు బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాలకు విచ్చేసిన కలెక్టర్ కు పాఠశాల యాజమాన్యం జ్ఞాపికను అందజేశారు.పాఠశాల చైర్మన్ రాజవర్ధన్ రెడ్డి, డీఈవో అబ్దుల్ ఘని, ఎంపీడీవో వినీత్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాలు లేని సమాజానికి మార్క్సిజమే మార్గం

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట నవంబర్ 14 ( నినాదం ) :** బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడి విధానాలకు మార్క్సిజమే ఏకైక ప్రత్యామ్నాయం అని, వర్గ సామాజిక ఐక్య ఉద్యమాలతో ప్రజల్లో ఐక్యతను సాధించి అంతరాలు లేని సమాజాన్ని సాధించాలని యంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు.

ఎంసిపిఐ(యు) వరంగల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రష్యన్ అక్టోబర్ విప్లవం వార్షికోత్సవాల సందర్భంగా గీసుకొండ మండలంలోని ఓంకార్ నగర్ లో మండల కార్యదర్శి కామ్రేడ్ కనకం సంధ్య అధ్యక్షతన సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో అక్టోబర్ విప్లవం సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని, సమ సమాజ స్థాపనకు, దోపిడీ లేని సమాజానికి పునాది వేసిందని ఈ క్రమంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం సోషలిజం మాత్రమేనని నిరూపించిన లెనిన్ నాయకత్వం ఎంతో చారిత్రాత్మకమని అదే బాటలో చైనా క్యూబా వియత్నం లాంటి దేశాలు ముందుకు సాగుతున్నాయని వాటిని ఆదర్శంగా తీసుకుని దేశంలో మతోన్మాద దోపిడి పాలకులకు వ్యతిరేకంగా పెట్టుబడి దారి కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ వర్గ సామాజిక పోరాటాలను మిళితం చేసి ప్రజలను ఐక్యపరుస్తూ కార్యకర్తలు పార్టీని విస్తరింపజేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడమే కాక ఉగ్రవాదులు అరికట్టి శాంతి భద్రతలను కాపాడడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆ కారణం గానే పహెల్గాం ఎర్రకోట ప్రాంతాల్లో బాంబు పేలుళ్లని అన్నారు. ప్రత్యేక ఓటర్ల సర్వే పేరుతో తమకు అనుకూలమైన ఓటర్లను జాబితాలో ఉంచి మిగతా లక్షలాదిమంది ఓటర్లను తొలగిస్తున్నారని ఎన్నికల కమిషన్ను జేబు సంస్థగా మార్చుకున్నారని తద్వారా భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు వామపక్షాలు కమ్యూనిస్టు పార్టీలు సామాజిక శక్తులు ఐక్యంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం పూనుకోవాలని కోరారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనే కుమారస్వామి మాట్లాడుతూ పాలకులు ఓట్లు సీట్లు అధికారం కోసం రాజకీయాలు చేయడమే తప్ప ప్రజల కనీస అవసరాలు మౌలిక సదుపాయాల కల్పన పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఎన్నో ఆశాజనకమైన హామీలు ఇచ్చి ఆచరణలో విస్మరించారని పైగా ప్రజా ఉద్యమాలపై నాయకులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై ప్రజా సమస్యల పరిష్కారానికై పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మంద రవి జిల్లా కమిటీ సభ్యులు కలకోట్ల యాదగిరి డివిజన్ నాయకులు గూడ సురేష్ సోమిడి రవి బండి బుచ్చయ్య జక్క అశోక్ కరుణాకర్ పులిచేరు సుధాకర్ పెండ్యాల మల్లయ్య గోపాల్ రంజిత్ ఖలీల్ నరసన్న యమున లలిత కళ్యాణి సౌందర్య స్వరూప తదితరులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లలో సిసిఐ నిబంధనలు రైతు వ్యతిరేకం

- బీసీ హక్కుల సాధన సమితి



**నల్లబెల్లి, నవంబర్14 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో పత్తి కొనుగోలులో సీసీఐ విధిస్తున్న కఠిన నిబంధనలు రైతాంగాన్ని మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి మండిపడ్డారు. మండల కేంద్రంలోని నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మామిళ్ల మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి విపత్తులతో భారీ నష్టాలు చవిచూసిన రైతులకు కపాస్ కిసాన్ యాప్ మరొక భారంగా మారిందని విమర్శించారు. తప్పనిసరి స్లాట్ బుకింగ్, స్లాట్‌లో ఇచ్చిన సమయానికే ఎకరానికి 7 క్వింటాళ్ల వరకే కొనుగోలు పరిమితి, తేమ 8 శాతం దాటితే ధర తగ్గింపు వంటి నిబంధనలు రైతు వ్యతిరేకమని తెలిపారు. 1970లో ఏర్పాటైన సీసీఐ రైతు పత్తిని నేరుగా కొనుగోలు చేయడానికి ఉద్దేశించబడినప్పటికీ, ఇప్పుడు రైతులకు నష్టమే మిగిలే విధంగా వ్యవస్థ మార్చబడిందనికుమారస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నల్ల చట్టాలు వెనక్కి తీసుకున్నా, రైతులపై కుట్రలు మాత్రం ఆగలేదు అని ఆరోపించారు. అకాల వర్షాలతో తీవ్ర నష్టం జరిగినప్పటికీ మండలంలో పంట నష్టం వివరాలు సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి ఆదేశాలు రాలేదని రైతులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. మామిళ్ల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పంట నష్టపోయిన పత్తి రైతులకు ఎకరానికి కనీసం 15, 000రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రంతో చర్చించి రైతులకు అండగా నిలవాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ జన్ను జయరాజు, సీపీఎం నాయకులు బొడిగె సమ్మయ్య, గోనె సంజీవయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్లర్లు ధాన్యం అప్పగింతలో.. జాప్యం లేకుండా చూడాలి



- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం):** రైస్ మిల్లర్లు సీఎంఆర్(మిల్లింగ్ చేసిన ధాన్యం) అప్పగింతలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ఆదేశించారు.శుక్రవారం పెద్దమందడి మండలంలోని జగత్‌పల్లి, మనిగిళ్ళ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వనపర్తిలోని రాఘవేంద్ర రైస్ మిల్లును కూడా సందర్శించి మిల్లింగ్ పురోగతిని సమీక్షించారు. కేంద్రాల ఇన్‌ఛార్జులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, త్వరితగతిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు నష్టం జరగకుండా ధాన్యాన్ని సరిగ్గా తూకం వేయాలని, తూకంలో తేడాలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్రానికి వచ్చిన ప్రతి రైతు వివరాలను, ధాన్యం మొత్తాన్ని, చెల్లింపు వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్‌లో సక్రమంగా నమోదు చేయాలని, పారదర్శకత పాటించాలని కోరారు. ధాన్యాన్ని కొనుగోలు చేసే ముందు తేమ శాతాన్ని ఖచ్చితంగా పరిశీలించిన తరువాతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్వింటా వేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రంలో నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, తద్వారా రాబోయే ధాన్యం నిల్వకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వనపర్తిలోని రాఘవేంద్ర రైస్ మిల్లును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మిల్లు యజమాన్యానికి పలు సూచనలు చేశారు. రైతులకు నష్టం కలిగించకుండా ధాన్యాన్ని జాగ్రత్తగా దించుకోవాలన్నారు.మిల్లింగ్ ప్రక్రియ వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు అదనపు శ్రామికులను (లేబర్‌ను) ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మిల్లింగ్ చేసిన బియ్యాన్ని (రైస్‌ను) ప్రభుత్వానికి తిరిగి ఇచ్చే ప్రక్రియ అయిన సీఎంఆర్‌ను త్వరగా పూర్తి చేసి అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. సీఎంఆర్ అప్పగింతలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు.అదనపు కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు, మిల్లింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం, అవకతవకలు జరగకుండా చూడాలని, రైతాంగానికి పూర్తిస్థాయిలో అండగా ఉండాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన

**చింతపల్లి, నవంబర్ 14 (నినాదం):** మండలంలోని తీదేడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచులు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ గ్రామంలోని సందె ఎల్లమ్మ ,లక్ష్మయ్య లకు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్,సందే లక్ష్మయ్య,పల్లెటి నర్సింహ,సందే శంకర్,రాశిక శంకర్,మర్ల కొండల్,శ్రీశైలం, దాసరి యాదయ్య,దాసరి మల్లేష్,సందే ముత్తయ్య,సందే సాయి,సాయిలు,వెంకట్,గంటేల చంద్రయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో బీహార్ విజయోత్సవాలు



**చింతపల్లి, నవంబర్ 14 (నినాదం):** బీహార్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎన్డీఏ గెలుపొందడంతో మండల బిజెపి ఆధ్వర్యంలో స్థానిక ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేసి, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు గురు స్వామి , మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేష్, బిజెపి నాయకులు ఎన్నం శేఖర్ , గొడుగు శ్రీనివాస్ , కే రామకృష్ణ, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మోర వెంకటరమణ, గొడ్డేటి మధు, భీమేష్ , చెన్నయ్య స్వామి, నాళ్ల శివకుమార్, నూనె లక్ష్మయ్య, గజ్జ అభినవ్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## గ్రేస్ వ్యాల్యూస్ ఐడియల్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం







**కోదాడ(నినాదం):** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ వ్యాఖ్యలను ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని గ్రేస్ వ్యాలీస్ ఐడియల్ స్కూల్ లో భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు పాఠశాల ప్రిన్సిపల్ సైమునా మైమునా బషీద్ పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు.విద్యార్థినులు ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయినీలుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. అంతేకాక, పలువురు విద్యార్థినులు విద్యాశాఖ మంత్రి, కలెక్టర్, డీఈఓ, ఎంపీ, ఎమ్మెల్యే వంటి ప్రముఖుల వేషధారణలో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఇది విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందని ప్రిన్సిపాల్ అన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## ఘనంగా ఒడి బియ్యం వేడుకలు



**చింతపల్లి, నవంబర్ 14 (నినాదం):** మండల కేంద్రానికి చెందిన మహిళలు మండలంలోని కురుమేడు గ్రామంలో కొలువుతీరిన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం ఒడిబియ్యం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి మాసంలో ఏదో ఒక ఆలయంలో వేడుకలను నిర్వహించడం జరుగుతుందని మహిళలు తెలిపారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, తెలంగాణ
15 నవంబర్ 2025

## బుగ్గపల్లి తండాలో సమస్యల పరిష్కారానికి కృషి

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం):** బుగ్గపల్లి తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండలం బుగ్గ పల్లి తండా ప్రజలు, యువకులు హైదరాబాదులోని మాజీ మంత్రి నివాసంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తండాలో నెలకొన్న పలు సమస్యలను నిరంజన్ రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో తాండాను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారితో కలసి నిరంజన్ రెడ్డి అల్పాహారం తీసుకుని ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆత్మీయ సమావేశంలో గోపాల్ నాయక్, లాలూ నాయక్, నాను నాయక్, మల్లేష్ నాయక్, వెంకటయ్య, కిషన్ నాయక్, రమేష్ నాయక్, లక్మన్ నాయక్, మోహన్ నాయక్, మల్లేష్, తిరుపతి ఉన్నారు.

## ఖమ్మం వందేళ్ళ ముగింపు ఉత్సవం చారిత్రాత్మక ఘట్టం

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం):** ఖమ్మంలో డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టమని, పార్టీ శ్రేణులు, కష్టజీవులు భాగస్వాములు కావాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి జె.రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ కి మాత్రమే వందేళ్ల పోరాట చరిత్ర ఉందని, కష్టజీవుల పక్షాన అనేక పోరాటాలు చేసి ఎన్నో చట్టాలను సాధించిందన్నారు. దేశంలో సిపిఐ పాత్రలేని పోరాటం లేదని, పేదలకు ఎర్రజెండా మాత్రమే అండగా ఉంటుందని, కమ్యూనిస్టు పార్టీ లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. సంపన్నుల దోపిడీ నుంచి అన్ని వర్గాలను సిపిఐ కాపాడుతూ వస్తోందని, బూర్జువ పార్టీలు అధికారమే లక్ష్యంగా పనిచేస్తాయని, సిపిఐ ప్రజల శ్రేయస్సు, లక్ష్యంగా అధికారం ఉన్నా లేకున్నా ప్రజలను సమీకరించి పోరాడుతుందన్నారు. అలాంటి పార్టీ వందేళ్ళ ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో అంగరంగ వైభవంగా జరగబోతున్నాయని అన్నారు. డిసెంబర్ 26న ముగింపు సభ నేపథ్యంలో రాష్ట్రంలో మూడు ప్రచార జాతాలు బయలుదేరాయన్నారు. సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ నాయకత్వంలో శనివారం జోగులాంబ గద్వాల నుంచి బయలుదేరుతున్న జాత మధ్యాహ్నం పెబ్బేరు లో ప్రవేశించి రెండు గంటలకు వనపర్తికి వస్తుందన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, నేతలు పృథ్వి నాదం, జయమ్మ, శిరీష, వంశీ, అంజి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయసులో పెళ్లిళ్లు చేయొద్దు

### ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ దివ్యభారతి విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం):** చిన్న వయసులో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయవద్దని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సోషల్ మొబిలైజర్ కే.దివ్యభారతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గోపాల్ పేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, వనపర్తి జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ లో బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ దివ్యభారతి పాల్గొని విద్యార్థినిలు, న్యాయవాదులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయసులో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, దీంతోపాటు వారి ఆరోగ్యం సహకరించక ఆసుపత్రుల పాలవుతున్నారని గుర్తు చేశారు. పెళ్లి వయసు వచ్చిన తర్వాతనే ఆడపిల్లలకు, మగ పిల్లలకు పెళ్లిళ్లు చేయాలని సూచించారు. బాల్యవివాహాలు చేసిన తల్లిదండ్రులు, అందుకు సహకరించిన పెద్దమనుషులు, బంధువులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జైలు శిక్షతో పాటు జరిమానా కూడా ఉంటుందని తెలిపారు. చిన్నపిల్లలను పనిలో పెట్టొద్దని, బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై, పెట్టిన వారిపై చర్యలు ఉంటాయని చెప్పారు. బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని, అప్పుడే అనుకున్న లక్ష్యం సాధించవచ్చని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ దీప్తి, ఉపాధ్యాయులు జ్యోతి, సుజన, ఉషారాణి, శిరీష, సుజాత, పర్వీన్, న్యాయవాదులు కిరణ్ కుమార్, కృష్ణ మోహన్, మల్లేశ్వర చారి, ఉమామహేశ్వర్ రెడ్డి, భరత్ కుమార్, తిరుపతయ్య గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అశోక్ రావు, కిషోర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, షాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులందరూ ఇష్టపడి చదువుకోవాలి

### వనపర్తి సీఐ కృష్ణ పిలుపు





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం):** విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని వనపర్తి సీఐ కృష్ణ సూచించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా సెల్ఫ్ గవర్నమెంట్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లు నేర్చుకొని అందరికీ ఆదర్శంగా నిలువాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, చదువులో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని పేర్కొన్నారు. పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించి విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో చూడాలని చదివిస్తుంటారని, వారి ఆశలను వమ్ము చేయకుండా చదువుకోవాలని కోరారు. చిన్న వయసులోనే క్రమశిక్షణ నేర్చుకుంటే పెద్దగయ్యాక అదే అలవాటును కొనసాగించవచ్చని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పుట్టిన ప్రాంతంపై ఎన్నారై రవి మమకారం

- బెల్లంకొండ రవి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు...
- వివిధ దేవాలయాలకు లక్షల రూపాయల విరాళం
- నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం
- రవి దాతృత్వానికి గ్రామస్తుల అభినందనలు...
- శుక్రవారం రవి జన్మదిన పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన అభిమానులు..





**కోదాడ(నినాదం):** అమెరికాలో ఉంటూ గొప్ప వ్యాపారాలు చేస్తున్నా ఆ వ్యక్తికి పుట్టిన ప్రాంతంపై ప్రేమ ఏమాత్రం తగ్గలేదు. సొంతూరుకు, కోదాడ ప్రాంత ప్రజలకు ఏదైనా చేయాలన్న తపన అతన్ని గొప్ప కార్యానికి పురికొల్పింది. డబ్బులు లేక పేదరికం అనుభవిస్తున్న కుటుంబాలకు అండగా నిలబడాలని, వారి సంక్షేమానికి కృషి చేయాలనే ఆలోచన నుండి ఎన్నారై రవి ఫౌండేషన్ స్థాపించారు. ఫౌండేషన్ 2015లో ప్రారంభమైంది... నాటినుండి నేటి వరకు ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద కుటుంబానికి కష్టం వస్తే ఒక కుటుంబ సభ్యుడిగా అండగా నిలబడ్డాడు ఎన్ఆర్ఐ రవి... చిన్నప్పుడు నుంచి కష్టాలను అనుభవించాలని కష్టపడి చదివే ప్రస్తుతం పదిమందికి సహాయం చేసే స్థాయికి ఎదిగానని, అందుకే నా ప్రాంత ప్రజలకు తన శక్తి మేర సహాయం చేసేందుకు ఎప్పుడు ముందుంటానంటున్నాడు రవి...

### ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు...

కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 40 కుటుంబాలకు పైగా నిరుపేద కుటుంబాలకు 5000 రూపాయలు , నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. సూర్యాపేట జిల్లాలోని పలు అనాధాశ్రమంలో అవసరాల నిమిత్తం నగదును పంపిణీ చేశారు. ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న దేవాలయ నిర్మాణానికి 50వేల రూపాయలను అందించారు. పాలవరం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నిర్మాణం కు 20 లక్షల రూపాయలను అందించారు. ఇదే గ్రామం లో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు దాదాపు 15 లక్ష రూపాయల వరకు ఖర్చుచేసి క్రీడలను ప్రోత్సహించారు. కొన్ని గ్రామాలలో మౌలిక వసతులలో భాగంగా వీధిలైట్లు కొరకు అందించారు. ఇటీవల వినాయక చవితిని పురస్కరించుకుని విగ్రహాలు, దేవీ నవరాత్రుల పురస్కరించుకొని సైతం విగ్రహాలను పంపిణీ చేశారు. ఇలా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ప్రజల చేత మన్ననలు పొందుతున్నారు. అయినవారే పట్టించుకునే రోజులలో పేద కుటుంబాలకు అండగా నిలబడుతున్న రవి సేవలు మరింత కొనసాగించాలని ప్రజలు ఆయనను అభిమానిస్తున్న యువత కోరుతున్నారు.

### ఘనంగా జన్మదిన వేడుకలు...

ఎన్నారై రవి జన్మదిన వేడుకలను ఆయన అభిమాన యువత శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విలాసవంతమైన పార్టీలకు దూరంగా.. కోదాడలోని శనగల అనాధాశ్రమంలో దివ్యాంగులకు,అనాథల మధ్య ఎన్నారై రవి తో కేక్ కట్ చేయించారు. అనంతరం చిన్నారులకు భోజనం ఏర్పాటు చేసి రవి స్వయంగా వడ్డించారు. చిన్నారులతో సరదాగా గడిపారు. ఎన్ఆర్ఐ రవి ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలను సైతం నిర్వహించడం అభినందనీయమని పలువురు ఆయనను అభినందించారు. వివిధ పార్టీ నేతలు రవికి సోషల్ మీడియా వేదికగా సైతం అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల వీరయ్య, మట్టపల్లి నరేష్, వేణు, సైదులు, మనీ, కిట్టు, మట్టపల్లి శ్రీను ,మండవ శ్రీను, అభిమాన యూత్ సభ్యులు పాల్గొన్నారు...

## బేతేల్ సంస్థలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**మునుగోడు నవంబర్ 14 (నినాదం):** మునుగోడు నియోజకవర్గ, మర్రిగూడ మండలంలోని, సరంపేటలో ఉన్న బేతేల్ సంస్థ ఆధ్వర్యంలో, జాతీయ బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సుధీర్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందని అన్నారు. బేతేల్ సంస్థ విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగిందని, ఆయన అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో, ప్రతి రోజు 30మంది విద్యార్థులకు ట్యూషన్ చెప్పడం తో పాటు భోజనం పెడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ నాయకులు సిహెచ్ వెంకటరెడ్డి, ఎం.లింగయ్య, జె.లింగయ్య,కె.రవీందర్, రాజు, ఎ.శ్రీను, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్ లాల్ నెహ్రు జయంతి





**మునుగోడు నవంబర్ 14 (నినాదం):** మునుగోడు శాసనసభ్యులు, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఆదేశాల మేరకు శుక్రవారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో ,మన భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ జాల వెంకన్న, తాటికొండ సైదులు, కుంభం చెన్నారెడ్డి, ఎండి అన్వర్, అప్పారావు,యాదయ్య, బొల్లం మహేష్, తీగల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు



**మునుగోడు నవంబర్ 14 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా , మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మండల కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బాణాసంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిధులుగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు ఎన్నికలు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ, ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ప్రజలు పట్టం కట్టారని ఇది ప్రతిపక్షాలకు చెంప పెట్టని అన్నారు. రెండు సంవత్సరాల కాలంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు సన్నబియ్యం ఇందిరమ్మ ఇళ్ళు రైతులకు మద్దతు ధర మరియు 60 వేలు ఉద్యోగాలు, ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వమని తెలియజేశారు. ఇదేవిధంగా రానున్న అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో, జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉబ్బు భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు. సుర్వీ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్ ,బాబా షరీఫ్, బొడిగే అరుణ, బాలకృష్ణ గౌడ్, సందగళ్ళ విజయ, సతీష్ గౌడ్, కాసర్ల మంజుల ,శ్రీనివాస్ రెడ్డి, షాదిఖాన చైర్మన్ ఎండి కరీం, మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, నాయకులు ఆవుల యేసు యాదవ్, పాక చిరంజీవి యాదవ్, జాల శ్రీకాంత్ యాదవ్,రాచకొండ భార్గవ్ బొంగు జంగయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్ , ఎండి గౌస్ ఖాన్, మరియు నాయకులు చెరుకు లింగుస్వామి గౌడ్, బత్తుల విప్లవ గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అనైతికం

- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు అనైతికమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడానికి కారణం ఒక్కసారి కాంగ్రెస్ పార్టీలోని ఎమ్మెల్యేలు, మంత్రులు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన సూచించారు. కేవలం విచ్చలవిడిగా మద్యం, డబ్బులు పంపిణీ చేసిన విషయం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఒక్కొక్క ఓటుకు వేల రూపాయల డబ్బులు ఇచ్చిన సంగతి, ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్లను బెదిరించిన సంగతి గుర్తు చేశారు. నాలుగు వేల నుంచి ఐదువేల వరకు ఓటర్లకు డబ్బులు పంచి గెలుపొందిన కాంగ్రెస్ సంకలు గుద్దుకోవడం విడ్డూరకరంగా ఉందని అన్నారు. మరోపక్క జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలవకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అవుతుందని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుగానే కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్తల నుంచి,ఎమ్మెల్యేలు, మంత్రులు, జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు మొత్తం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సంగతి గుర్తు పెట్టుకోవాలని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను గెలిపించకుంటే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో చెప్పిన విషయం ఆయన గుర్తు చేశారు. ఇలాంటి దుర్మార్గమైన తప్పుడు హామీలు, తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేసి బెదిరించి బ్లాక్ మెయిల్ చేసి ఓట్లు దండుకున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిజెపి సిద్ధాంతం గల పార్టీ అని, ఎక్కడ కూడా ప్రలోభాలకు గురి చేయకుండా, డబ్బులు పంపిణీ చేయకుండా ఎన్నికల్లో పోటీ చేస్తుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో శంకరగిరి మాన్యాలు తప్పవని ఆయన జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగపరంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో బీసీలను చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రను, బీసీలను మోసం చేస్తున్న అనేక విషయాలను ప్రజల ముందు పెట్టి నిలదీస్తామని మున్నూరు రవీందర్ హెచ్చరించారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**మునుగోడు నవంబర్ 14 (నినాదం):** బాలల దినోత్సవం పురస్కరించుకొని మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం ఎంపీపీ ఎస్ డబ్ల్యూ లింగోటం పాఠశాలలో నిర్వహించిన, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ కు ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో, గాంధీ వేషధారణలో టి యశ్వంత్, నెహ్రూగా మహేష్, అక్షిత్, చంద్రశేఖర్, ఆజాద్గా కే నాని, బిఆర్ అంబేద్కర్ గా వీ చానక్య, సోల్జర్ గా నిహాల్, ఫార్మర్ గా చరణ్, డాక్టర్ గా చరిత, లాయర్ గా లాస్య, భరత మాతగా రుతిక, మిస్ లింగోటం గా ఐశ్వర్య, ఆదివాసిగా నీరజ, గోపికగా హిమశ్రీ, మ్యాంగో, మణికంఠ, టమాటో గా దీక్షిత, సన్ఫ్లవర్ గా వరుణ్, సోది చెప్పే వారిగా అనురాధ, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు సృజనాత్మకత పెంచవచ్చని ఎంఈఓ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కే విజయలక్ష్మి, ఎం సునీత, పి జ్యోతి, ఎండి వసీమున్నసా,లను అభినందించారు. ఈ కార్యక్రమంలో, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అంజమ్మ, సిఆర్పి కేశవులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

